## 13

# భూనివాసులే, కానీ పరలోకానికి బద్ధులైనవారు

## (ఫిలిప్పీయులకు 3:17-4:1)

ప్రస్తుతము మీరెక్కడున్నారు - భవనము లోపలా లేదా బయటా? నీవు ఎక్కడున్నా, ఒక నిమిషం చుట్టూ చూడండి. మీరేమి చూస్తున్నారు? యిప్పుడు మీ చేతితో దేనినైనా తాకండి. బహుశ మీరు ఏదైనా గృహసామాగ్రిని తాకియుండవచ్చు. ఒకవేళ మీరు బయటయుండి యుంటే, బహుశ మీరు నేలను లేక గడ్డిని తాకియుండవచ్చు. మనము మన పంచేంద్రియాలతో అనుభవించే ప్రపంచమిదే. మనకు పరిచయమున్న ప్రపంచమిదియే. అత్యధికమైన నివాసుల దృష్టినాకర్షించిన ప్రపంచం యిదీ. ఏదియేమైనప్పటికి, ఒక క్రైస్తవుడు ఈ ప్రపంచము తాత్కాలికమని ఎరుగును, అనగా ప్రభువు మరలా వచ్చినప్పుడు యిది గతించిపోవునని ఎరుగును (2 పేతురు 3:4, 9, 10). ఆయన నిత్యనివాసము *పరలోకమని* - మరియు ఆయన యొక్క ప్రేమానురాగాలు దానిపై కేంద్రీకృతమైయుండాలని తెలుసును.

మనము యింతకు మునుపే "క్రీస్తు యేసునందు *దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు* బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను" (ఫిలిప్పీయులకు 3:14; నొక్కి చెప్పింది నాది) అని పౌలు చెప్పిన మాటలను గూర్చి చర్చించాము. జేమ్స్ టోల్లి ఈ పిలుపును "పరలోకము*నుండి వచ్చినదై* పరలోకమునకై" పిలువబడిన పిలుపుగా వర్ణించాడు.[1] ఈ పాఠములో "భూసంబంధమైన వాటియందే మనస్సుంచు" వారికి (3:19), మరియు "పరలోకపు పౌరస్థితిని" కలిగినవారికి, అనగా క్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్న వారికి (3:20) మధ్య ఉన్న వ్యత్యాసమును చూపుతున్నాం.

మనము ఎదుర్కొను ఒక గొప్ప సవాలు ఏదనగా, ఒకే సమయంలో భూనివాసులే, కానీ పరలోకమునకు బద్ధులు - "లోకంలో ఉన్నాము" (యోహాను 17:11) కానీ "లోకసంబంధులము కాము" (యోహాను 17:16). యిప్పుడు-మరియు-యిక్కడ మరియు అప్పుడు-మరియు-అక్కడ అనే వాటి మధ్య నిరంతరము ఉద్రిక్తత ఉంటుంది. మనలో ప్రతి ఒక్కరము "నా మనస్సును భూసంబంధమైన వాటి మీద ఉంచియున్నానా లేదా పరలోకసంబంధమైన వాటి మీద ఉంచియున్నానా?" అనే ప్రశ్నను ఎదుర్కొనాలి.

### స్వీకరించవలసిన ఒక మాదిరి (3:17)

3వ అధ్యాయములోని పౌలు యొక్క హెచ్చరికలు ఫిలిప్పీ సంఘములోవున్న ప్రతి ఒక్క సభ్యునికి అన్వయించబడుచుండవచ్చు. 17వ వచనములో పౌలు తన యొక్క దృష్టిని సంఘమంతటి పైకి మళ్ళించెను. ఇంగ్లీష్‌లో ఈ వచనము "సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి" అని ప్రారంభమగుచున్నది. గ్రీకులో, *mimetes* (*imitator*) అనే పదమునకు ముందు ఉపసర్గమైన *sun*[2] (*with*)తో కలిసిన *summimetes* అనే బహు వచనరూపమైన మిశ్రమ పదముతో ఆరంభమైనది. ఉపసర్గమైన "with" (కూడ) అనేది క్రైస్తవులంతా కలిసి

మెలసి చేయవలసినదని సూచించుచున్నది (KJV చూడు). కాబట్టి NASBలో "చేరండి" అని ఉంది.

**పౌలు యొక్క మాదిరి**

దేనిలో చేరాలి? కొంతమంది సువార్తికులు పౌలు యొక్క ఆదేశమును యిచ్చుటకు సాహచించరు: "నన్ను పోలి నడుచుకొనుడి." పౌలు అక్షరార్థముగా, "నన్ను అనుకరించుటలో నాతో కూడ" ఉండుడి అని చెప్పాడు. నేను 50 సంవత్సరాలనుండి పైగా బోధించుచున్నప్పటికి నా శ్రోతలను ఎన్నడును నన్ను ఏ విషయంలోను అనుకరించమని చెప్పలేదు.

పౌలు ఎప్పుడూ తనను గూర్చియే స్వార్థముగా మాట్లాడుచుండేవాడైయున్నాడా? కాదు. తాను ఏమైయుండవలసినవాడైయున్నాడో యింకను కాలేదని పౌలు సూక్ష్మ బుద్ధితో ఎరిగినవాడైయున్నాడు (3:12, 13). ఆయన మాటలకు అర్హతలు అవసరమని తన పత్రిక చదువువారు అర్థము చేసుకొందురని బహుశ పౌలు ఊహించియుండవచ్చు. కొరింథీయులకు అదే విధమైన ఆజ్ఞను యిచ్చినప్పుడు ఆయన తన మాటలను ఈ రీతిగా బలపరిచాడు: "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" (1 కొరింథీయులకు 11:1; 1 థెస్సలొనీకయులకు 1:6 చూడు) ఫిలిప్పీయులకు 3:17లో యోగ్యతను సందర్భమును బట్టి తీసుకొనవలసినదై యుంది. పౌలు తన జీవితము యొక్క ప్రాధాన్యతను గూర్చి మాట్లాడుచున్నాడు. క్రీస్తు కంటే ఆయనకు ఏదియు ప్రాముఖ్యమైనది కాదు (3:4–11). ఆయన గతమును మరచి, ముందుకుసాగాడు (3:12–14). అలాంటి చిత్తవృత్తినే కలిగియుండమని పౌలు ఈ పత్రిక చదువువారిని అర్థించాడు (3:15, 16). 17వ వచనం ఆ హెచ్చరిక యొక్క విస్తరింపు అయియున్నది. దానికి పర్యవసానంగా, పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు, "నేను క్రీస్తు యెడలను మరియు జీవితం పట్ల కలిగియున్న వైఖరిని అనుకరించుడి, పరలోకపు లక్ష్యముపై మీ దృష్టిని ఉంచండి!"

**తోటి క్రైస్తవుల మాదిరి**

దైనినైనా విజయవంతముగా అనుకరించుటకు, మనము దానిని తప్పక చూడాలి. పౌలు మరలా ఎప్పుడు ఫిలిప్పీయులను చూస్తాడో నిశ్చయముగా తెలియదు (1:27 చూడు), కాబట్టి ఆయన తన సద్బోధను విస్తరించాడు: "మేము మీకు మాదిరియైయున్న ప్రకారం నడుచుకొనువారిని గురిపెట్ట చూడుడి" (3:17బి). పాత మరియు క్రొత్త నిబంధనల రెండింటిలోను "నడుచుకొను" అను పదమును తరుచూ "జీవించు" అనే ఉద్దేశముతో ఉపయోగించబడింది (కీర్తన 1:1; 1 యోహాను 1:7 చూడు). అనుకరించుటకు యోగ్యులైనవారిలో, త్వరలో ఫిలిప్పీకు తిరిగి వెళ్ళనున్న ఎపఫ్రొదితు (2:25) మరియు తిమోతి కూడ యున్నారు (2:19). ఫిలిప్పీలోని పరిణితి చెందిన క్రైస్తవులలో ఎవరైనా మంచి ఉదాహరణగా ఉండి ఉండవచ్చు (3:15 చూడు).

3:17లో రెండు పదాలకు అధనపు వ్యాఖ్యానము అవసరమైయున్నది. మొదటిది, "observe" (గమనించు; *skopeo*)గా తర్జుమా చేయబడిన గ్రీకు పదము. ఈ క్రియా రూపక పదము 14 వచనములో "గురిగా" తర్జుమా చేయబడింది. "గురి" అనేది చూడగలిగే దానిని సూచించుచున్నది; ఊహయేమనగా, పరుగుపందెములో పరుగెత్తువాడు తాను

ముగించవలసిన రేఖపై తన యొక్క దృష్టిని నిలుపును. పౌలు ఉపయోగించిన పదమము కూడ చూచుట అనే యిదే భావమును కలిగియుంది: అనగా, దీని అర్థము "దానివైపు చూడు, చూడు, పరిశీలించు."[3] ఆయన ఈ పదాన్ని రోమీయులకు 16:17లో ప్రతికూలంగా ఉపయోగించాడు. ("కనిపెట్టుకొనియుండుడి"), కాని ఆయన యిక్కడ దానిని అనుకూలంగా ఉపయోగించాడు. దురదృష్టవశాత్తు, మనలో కొందరు మంచి ఉదాహరణలను గమనించుట కంటే చెడ్డ ఉదాహరణలనే ఎక్కువగా గమనించుటకు ఇష్టపడుదురు. అపొస్తలుని శ్రోతలు "విశ్వాసులైన వారిని అనుకరించులాగున (తమ) దృష్టిని వారిపై స్థిరముగా యుంచమని"[4] చెప్పబడ్డారు.

రెండవ పదమేదనగా, "మాదిరి." "మాదిరి" అనే పదము *tupon* అనే పదము *tupos* యొక్క తర్జుమా అయియుంది. ఈ పద రూపంనుండి "type" అనే పదమును పొందియున్నాము. ఈ పదము ఒక నిర్మాణము యొక్క మాదిరిని సూచించుటకు ఉపయోగించబడింది (హెబ్రీయులకు 8:5). అదే విధంగా యిది సిద్ధాంత మాదిరిలకు (రోమీయులకు 6:17) మరియు నైతిక మాదిరిలకు ఉపయోగించబడింది (1 కొరింథీయులకు 10:6, 11; 1 థెస్సలొనీకయులకు 1:7 చూడు). నూతన నిబంధన నేటి సంఘమునకైన దేవుని మాదిరిని కలిగియుంది: అది ఏమనగా: మనము విశ్వసించేది, చేసేది, మరియు బోధించేది. "సమస్తము మాదిరిచొప్పున చేయుటకు" నేర్చుకొందాము (హెబ్రీయులకు 8:5 చూడు).

ఫిలిప్పీయులకు 3:17 మంచి మాదిరిని కలిగియుండుట – మరియు మంచి మాదిరిగా యుండుట యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకపరచి చూపుచున్నది. మనము జన్మతో అనుకరించువారముగా జన్మించియున్నాము. ఒక చిన్న బాలిక తన తల్లి దుస్తులను ధరించుట లేదా ఒక పిల్లవాడు తన తండ్రి అడుగుజాడలలో నడుచుటకు తన కాళ్ళను చాచు విధానమును ఆలోచించండి. నేటి మన ప్రస్తుత కాలపు నైపుణ్యాలలో – అనగా వంటచేయుట, లేదా దేనినైనా నిర్మించుట – అన్ని కూడ అనుకరించుట ద్వారానే నేర్చుకొనియున్నాము.[5] మన ఆత్మీయ జీవితము గూర్చియైతే, ఎట్లు మన సహోదరులు దేవుని ఆజ్ఞలను పాటించారు అని తెలుసుకొనుటకు మాదిరి సహకరిస్తుంది. యిది *దీనిగూర్చి చదవువలసినది* మరియు దేవునియందు నమ్మిక యుంచుటకు అవసరమైనది (హెబ్రీయులకు 2:13; 1 తిమోతి 4:10). మరియు రెండవది మంచి సమయాలలోను మరియు చెడ్డ సమయాలలోను దేవునియందు నమ్మికయుంచిన క్రైస్తవులను చూచుటకైయున్నది.

నేను యింతకు మునుపే చెప్పాను, కొంతమంది సువార్తికులు "నన్ననుకరించమని" చెప్పుటకు సహించరు. అదే సమయంలో, ప్రభువు యొక్క శిష్యులందరు, తమకు యిష్టం యుండినప్పటికి లేకున్నప్పటికి తాము అనుకరించబడుతారని అర్థం చేసుకోవాలి. మనలో దేవుని వాక్యం బోధించే మరియు ఉపదేశించే వారిపై యిది ఎంతటి భక్తిపూర్వకమైన బాధ్యతను యుంచియున్నది! (యాకోబు 3:1 చూడు.) యిది కేవలం సమాజ సేవకుల విషయంలో మాత్రమే వాస్తవము కాదు కానీ, యిది క్రైస్తవులందరి యెడల కూడ వాస్తవమైయున్నది (మత్తయి 5:13–16 చూడు). మనమందరము కూడ మంచి లేదా చెడ్డ మాదిరులమైయుంటాము. క్రీస్తును అన్నింటికంటే పైగా యుంచుటకు మాదిరిగా పరసంబంధమైన వాటిపై మన హృదయములను నిలుపుటకు పాటు పడెదము. యిది పాఠము యొక్క ముఖ్యమైన ఆలోచన.

## తప్పించవలసిన జనులు (3:18, 19)

ప్రతి మంచి మాదిరికి అనేకమైన చెడ్డ మాదిరులు ఉంటాయి. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలు ఎవరిని అనుకరిస్తున్నారు అనేదానిని గూర్చి చింతిస్తుంటారు. అదేవిధంగా మంచి మాదిరిలకు తమ్మును తాము మలచుకొనమని వారిని ప్రోత్సహించిన వాడైయుండి, చెడ్డ మాదిరులను అనుసరించవద్దని వారిని హెచ్చరించెను:

> అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు; వీరినిగూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను. నాశనమే వారి అంతము, వారి కడుపే వారికి దేవుడు; వారు తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు, భూసంబంధమైన వాటియందే మనస్సునుంచుచున్నారు (3:18, 19).

### నిర్దిష్టమైన అన్వయింపు

పౌలు బహుశ ఈ రకమైన వ్యక్తులను గూర్చి యింతకముందు చేసిన ప్రయాణములలో హెచ్చరించి యుండవచ్చు, లేదా దీనికి ముందు వ్రాసిన పత్రికలో హెచ్చరించియుండవచ్చు (ఫిలిప్పీయులకు 3:1 చూడు). అప్పటికే ఆయన ఈ గుంపును గూర్చి హెచ్చరించియున్నాడు కాబట్టి ఆయన ఎవరిని గూర్చి మాట్లాడుచున్నాడో వారు ఎరిగియుండవచ్చు – కానీ మనకు తెలియదు. మనము సందేహముతో చూసినట్టయితే అధ్యాయము యొక్క మొదటి భాగమును తప్ప మరిదేనిని చూడకూడదని కొందరు రచయితలు జ్ఞాపకము చేసిరి. వారెవరనగా 2వ వచనములోని యూదా ఆచారములను అనుసరించాలని బోధించేవారు. “వీరు సిలువకు శత్రువులైయున్నారు”; ఎందుకనగా నీతిమంతుడు ధర్మశాస్త్రమునుండి వస్తే [యూదులైన క్రైస్తవులు అనుకున్నట్లు] అప్పుడు క్రీస్తు “వృథాగా” చనిపోయాడు (గలతీయులకు 2:21). నాశనమే వారి అంతము ఎందుకనగా “మీలో ధర్మశాస్త్రమువలన నీతిమంతులమని తీర్చబడువారెవరో, ... వారు కృపనుండి తొలగి పోయియున్నారు” (గలతీయులకు 5:4). “వారి కడుపే వారి దేవుడు” అన్న వాక్య భాగము ధర్మశాస్త్ర నియమాలను పాటించుటలోని వారి యొక్క పట్టును సూచించగలదు. “వారు సిగ్గు పడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు” అనునది వారు తమ అపరాధముల విషయాలలో సిగ్గుపడవలసిన వారైయుండి ధర్మశాస్త్రమును పాటించుచున్నట్లు అతిశయించువారికి అన్వయించి యుండవచ్చు. (సున్నతిని గూర్చి ఉదహరించిన సంగతి “సిగ్గుపడు” అను మాటతో చూడవచ్చు. కొన్ని సార్లు దిగంబరత్వానికి పర్యాయ పదము ఉపయోగించబడింది [మీకా 1:11; నెహెమ్యా 3:5 చూడు].) యూదా ఆచారములను అనుసరించాలని బోధించే బోధకులు “తమ మనస్సును భూసంబంధమైన వాటిపై నిలిపిరి” వారు తమ ఆచారములను మరియు సంప్రదాయాలను పాటించుటకై మాత్రమే తమ దృష్టిని నిలిపిరి.

యితర రచయితలు ఫిలిప్పీయులకు 3:18, 19లోని పదజాలము క్రైస్తవులు తమకు యిష్టమొచ్చినట్లు జీవించవచ్చు, దేవుని ఆజ్ఞలను పాటించటం ప్రాముఖ్యమైనది కాదని బోధించు అబద్ధ బోధకులకు సరిగా సరిపోతుందని విశ్వసించిరి.[6] అటువంటి వారు “సిలువకు శత్రువులవలె యున్నారు” ఎందుకనగా, సిలువ అనేది స్వార్థమును మరియు పాపమును చంపివేయుటకు సూచనయైయుంది (మత్తయి 16:24 చూడు). వారి “నాశనమే” వారి అంతము, ఎవరైతే శరీర కార్యములను పాటించెదరో వారు “పరలోక రాజ్యమును

స్వతంత్రించుకొనరు" (గలతీయులకు 5:19-21). "వారికడుపే" వారి "దేవుడు" ఎందునగా వారు తమను తాను శరీరసంబంధమైన కడుపునకు యిచ్చివేసుకొనిరి; వారు చేసిన సిగ్గుకరమైన విషయములో వారు గర్వపడిరి, మరియు వారి మనస్సులు "భూసంబంధమైనవాటిపై నిలిపిరి."

చాలామంది వ్యక్తులు సూచించబడ్డారు.[7] వారెవరైనప్పటికీ, వారిని గూర్చి ఆలోచించుట పౌలును కలవరపెట్టింది. గ్రీకు వాక్యభాగములలో, ఆయన వారిని "సిలువకు శత్రువులని" సూచించాడు. వారిని గూర్చి వ్రాసినప్పుడు ఆయన ఏడ్చుచున్నాడు. ఫిలిప్పీయులకు 3:18లో "ఏడ్చుచున్నట్టుగా" తర్జుమా చేయబడిన (Gk.: *klaion*) పదము "దుఃఖమును బిగ్గరగా"[8] వ్యక్తపరచుటను సూచించుచున్నది. యిటువంటి అబద్ధ బోధకులు ఉన్నారనే వాస్తవము, మరియు వీరివలన తన ప్రియులైన ఫిలిప్పీయులకు భయము కలదన్న వాస్తవము ఆయన హృదయాన్ని చీల్చివేసింది.

**సాధారణ అన్వయింపు**

నేను 18 మరియు 19 వచనాలపై విస్తారమైన వేరువేరు వ్యాఖ్యానములను చదివియుండగా, రెండు ఆలోచనలు నా మనస్సును తట్టాయి. మొదటిది మతసంబంధమైన లీగలిస్ట్ నుండి [అనగా ధర్మశాస్త్రాన్ని క్రైస్తవులపై రుద్దాలని ప్రయత్నము చేసే క్రైస్తవులైన యూదా బోధకులు]. మత సంబంధమైన లిబరల్స్ (ఎవరైతే ఆజ్ఞలను పాటించటం అనవసరమని అనుకొందురో) యొద్దకు పరుగెత్తు నేరస్థుల లేదా అపరాధుల యొక్క పట్టిక. రెండవది, పౌలు వివరణను దాదాపు తప్పుగాయున్న ఏ మతసంబంధమైన లేదా నైతిక ఉద్యమానికైయైన అన్వయించవచ్చు. ఈ రెండు వచనాలపైగల యితర కోణాలను చూద్దాము, ఈసారి సాధారణ అన్వయింపును చేద్దాము.

దుఃఖకరమేమంటే, నేడు అనేకులు "సిలువకు శత్రువులుగా" యుండియుండవచ్చు. క్రైస్తవ్యంలో సిలువయనేది కేంద్రం. "సిలువవలన ... దేవునితో సమాధానపరచబడ్డాము" (ఎఫెసీయులకు 2:16); "... రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" (1 కొరింథీయులకు 1:18). పౌలు కొరింథీయులకు "నేను యేసు క్రీస్తును, అనగా సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప మరిదేనిని మీ మధ్య నెరుగగుందునని నిశ్చయించుకొంటిని" అని చెప్పెను (1 కొరింథీయులకు 2:2). మరలా ఆయన వ్రాస్తూ "అయితే మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువయందు తప్ప మరిదేనియందు అతిశయించుట నాకు దూరమవునుగాక" అని చెప్పెను (గలతీయులకు 6:14). మనము "క్రీస్తు సిలువను" గూర్చి మాట్లాడుచున్నప్పుడు మన మనస్సులో దేనిపై క్రీస్తు చనిపోయెనో ఆ కఱ్ఱముక్కను కలిగియుండలేదు, కానీ ఆ సిలువ: దేవుడు మనకై కలిగియున్న ప్రేమ, క్రీస్తు బలి యాగము, మన ఆత్మల రక్షణ, తన్నుతాను ఉపేక్షించుకొనుట, మరియు మొదలగు వాటన్నింటికి నిదర్శనముగా నిలుచును.

యేసు యొక్క దైవత్వమును గూర్చి మరియు ఆయన మరణం మన రక్షణను కార్యసిద్ధి చేయుటకు అవసరమని బైబిల్ బోధించువాటిని గూర్చి నమ్మనివాడు సిలువకు శత్రువగును. సిలువ అనవసరమని మత గుంపులు బోధించినప్పుడు అవి సిలువకు శతృవులగుదురు. మంచిగా జీవిస్తున్నాను గనుక పరలోక నివాసం తనకు కాయం అని అనుకొనువాడు కూడా యిందులో చేర్చబడియున్నాడు. భక్తిహీనతవలన మరియు పశ్చాత్తాపం చెందని ఫలితంగా,

అవిశ్వాసులైన క్రైస్తవులు "దేవుని కుమారుని మరల సిలువ వేయుచు బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు" (హెబ్రీయులకు 6:6). గనుక వారు సిలువకు శత్రువులైరి. క్రీస్తుకు శత్రువులైనవారు క్రీస్తుకు శత్రువులని చెప్పుకొనరు; బహుశ వారు అలా శత్రువులుగా ఉన్నారని కూడ ఎరుగరు. అయినప్పటికి, వారు తమ బోధవలన లేక జీవితములవలన సిలువ సూచించు దానిని వ్యతిరేకించుచున్నారు.

అవిశ్వాసుల మరియు అవిధేయుల "నాశనమే" వారి "అంతము." నాశనము అని తర్జుమా చేయబడిన పదము (*apoleia* రూపములో ఉన్న గ్రీకు పదము). యింతకు ముందు హింసించుచున్న అన్యజనుల గతిని సూచించుటకు ఉపయోగించబడింది (1:28); యిక్కడ భక్తిహీనుల గతిని సూచించుచున్నది. ఈ పదము దుష్టుల యొక్క నిత్య శిక్షను సూచించుచున్నది (మత్తయి 7:13; 2 పేతురు 3:7; ప్రకటన 17:8, 11).[9] CEVలో "... వారు నరకం వైపు వెళ్ళుతున్నారు!" అని ఉంది.

తదుపరి వాక్యభాగము పౌలు యింటికి సమీపంగా ఆరంభిస్తున్నాడు: "వారి ఆకలియే (కడుపే) వారి దేవుడు." దేనినైనా, అత్యంత ముఖ్యమైనదిగా ఎంచి, జీవితాన్నే నియంత్రించునట్టుగా దానికి అవకాశాన్ని యిచ్చిప్పుడు దానిని "దేవునిగా" చేసుకొంటాము. గ్రీకులో "ఆకలి" అనే పదమునకు బదులు తెలుగులో ఉన్నట్టే "కడుపు" అని ఉంది (KJV చూడు). భోజనానికి బానిసులైనవారిని (తిండిభోతులను; ద్వితీయోపదేశకాండము 21:20; సామెతలు 23:21; 28:7; తీతు 1:12 చూడు), లేక ఏ దురలవాటునైనా (మద్యపానమునకు, మాదక ద్రవ్యాలకు, మొదలగువాటికి బానిసలు) పౌలు నిరాకరించాడు. సాధారణంగా ఆయన మాటలను శరీర సంబంధమైన కోరికలకు, లైంగిక అక్రమ సంబంధమునకు కూడ అన్వయించుకొనవచ్చు.[10] NIVలో "వారు తమ శరీరము కోరుకొనునట్టు చేయుదురు" అని ఉంది. అపొస్తలుని దోషారోపణను యింకా విస్తరింపచేయవచ్చు. రోమీయులకు 16:17, 18ల్లో, సంఘములో విభేదాలను కలిగించు అబద్ధ బోధకులను వివరించుటకు యిలాంటి పద ప్రయోగమును ఉపయోగించిరి. ఆ వాక్య భాగము, వయక్తిక కోరికలను ప్రాముఖ్యముగా ఎంచేవారిని సూచించుచున్నవి. మనలో ఒక్కొక్కరము ఆత్మాభిమానముచే ఎల్లప్పుడు శోధింపబడదుము!

పౌలు యిచ్చిన తదుపరి వర్ణన నేటి దినానికి సరిపోవువాటిలో అసాధారణమైనదిగా కనబడుచున్నది: "వారు తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు." ఆంగ్లములోని "మహిమకు" అనే పదమునకు బదులుగా సర్వసాధరణముగా "అతిశయించుట" అనే పదమును ఉపయోగించి పరిస్థితి స్పష్టముగా వర్ణించబడింది. CEV "వారు వారుచేయు అసహ్యమైన సంగతులను గూర్చి డంబములు చెప్పుకొనుచున్నారు" అని చెప్పుచున్నది. ఒకదాని తరువాత మరొక ఉదాహరణలు నా మనస్సును ముంచి వేయుచున్నాయి:[11]

- పురుషులు శృంగార కృత్యములను గూర్చి డంబము చెప్పుకొనుచున్నారు.
- యవ్వనస్తులు వారు గత రాత్రి ఎంత త్రాగారో దానిని గూర్చి డంబములు చెప్పుకొనుచున్నారు.
- పెద్దవారు వ్యాపారములో తమ సహచరులను ఎలా మోసంచేసి "మేలైనది సాధించారో" దానిని గూర్చి డంబములు చెప్పుకొనుచున్నారు.

- చెడునుబట్టి "సహించినవారు" తమ "సహనమును" గూర్చి డంబములు చెప్పుకొనుచున్నారు (1 కొరింథీయులకు 5:2).
- పుస్తకాలు, నాటకాలు, టీవీలు, మరియు సినిమాలు, సిగ్గుమాలిన కార్యాలు దైవనిందను మరియు దైవదూషణను చేయుచున్నాయి. లేదా శృంగారాన్ని మరియు సిగ్గులేమి క్రియలైన వ్యభిచారము మరియు జారత్వము గూర్చి వర్ణించుచున్నాయి!

నాకు యిర్మీయా 6:15 జ్ఞాపకమొచ్చినది: "... వారు ఏ మాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు." యెషయా 5:20 కూడ తగినదిగా కనబడుచున్నది: "కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు, వెలుగు చీకటనియు ఎంచుకొనువారికి శ్రమ!" థామస్ మ్యాన్టన్ వ్రాస్తూ: "పడి పోయిన మనుష్యుడే, తలక్రిందులయ్యేను; ఆయన ప్రేమ ఆయన అసహ్యించుకొనవలసిన వాటియుందుంది; ఆయన ప్రేమించవలసిన వాటియందు ఆయనకు అసహ్యముకలదు; ఆయన సిగ్గుపడవలసినవాటియందు ఆయనకు అతిశయము కలదు; ఆయన అతిశయించవలసినవాటియందు ఆయకు సిగ్గుకలదు" అని చెప్పాడు.[12]

మన పాఠములో ముందుకు వెళుతూ, సమస్యయొక్క కేంద్ర స్థానానికి మరియు 19 వచనము యొక్క ముగింపుకు వచ్చాము: పౌలు చేత నిందించబడినవారు, "భూసంబంధమైన వాటియందే తమ మనస్సుంచుచున్నారు." LB ఈ యొక్క అర్థాన్ని కలిగియుంది: "... వారు ఆలోచించుచున్నదంతయు ఈ భూమిపై జీవమును గూర్చి యైయున్నది." చార్లెస్ యర్డ్మన్ వ్రాస్తూ "వారి దిక్చక్రము కాలానికి మరియు ఈ జ్ఞానానికే పరిమితియైయుంది."[13] వారి మనస్సును గూర్చి ఈ విధముగా సంగ్రహించబడింది: నిత్య నరకముకొరకు *నియమించబడింది*, మరియు వారి కోరికలచే *నడిపించబడుచున్నది,* వారు లోకానికి *అంకితమైయున్నారు* అని వ్రాసెను.[14]

యింతకుముందు తెలిపిన ప్రకారం, భూమికే అంకితమైన ప్రజలెవరో మనకు తెలియదు, కాని పౌలు వీరు ఫిలిప్పీ సంఘముపై ప్రభావమును చూపినవారై యుండవచ్చునని అనుకొన్నాడు. వారు ముఖ్యమైన వ్యక్తులుకాకుంటె అపొస్తలులు వారిని గూర్చి ఆలోచించి కూడా యుండేవారు కారు. బహుశ వారు ఫిర్యాదులు చేసేటటువంటి వ్యక్తిత్వాలు మరియు ప్రేరేపించు మార్గాలు కలిగియుండవచ్చు. నేడు, భూసంబంధమైనవాటి ప్రాముఖ్యతలను ప్రస్తుతించు ప్రతినిధుల సైన్యం కలదు. ఈ నేటి మన కాలపు గొప్ప మనోహరమైన, మరియు ఆకర్షణీయమైన ప్రజలు కూడా "సైన్యంలో" చేరియున్నారు: వారెవరనగా నటులు, నటీమనులు, గొప్ప రచయితలు, ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన క్రీడాకారులు, ప్రఖ్యాత సంగీతకారులు, పాటలు పాడువారు, ఉన్నతమైన రాజకీయ నాయకులు, ఈ విధంగా చెప్పుచూ పోతే ఈ పట్టి అలా వెళుతూనే ఉంటుంది. దీనిలో యింక, స్నేహితులు, యిరుగుపొరుగువారు, లేదా మీ కుటుంబ సభ్యులు కూడా చేర్చబడియుండవచ్చు. వారెవరైనప్పటికి వారు తమ సందేశములో ఒకేవిధమైన అర్థమును కలిగియుండిరి, అది ఏమనగా: "*ఈ* ప్రపంచము ప్రాముఖ్యమైనది." భూసంబంధమైనవి మన ఆలోచనలను అధిగమించునట్లు అనుమతించుటయే మనమందరము ఎదుర్కొను ప్రమాదము. "లోకములో ఉన్నాము" కానీ "లోక సంబంధులు" కానట్టు జీవించుట

ఎంత కష్టము!

ఎవరైతే భూసంబంధమైన వాటి యందు లక్ష్యముంచిరో వారిని మనము *అనుకరించరాదు*, దీనికి బదులుగా మనము, ఎవరైతే తమ మనస్సును పరసంబంధమైనవాటి *యందు* నిలిపియున్నారో వారిని అనుసరించవలసియుంది – అబ్రహామువంటి మనుష్యులు, చూడలేని వాటిని చూడగలవారిని అనుసరించారు: "అబ్రహాము … విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్లెను … దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో, పునాదులుగల ఆ పట్టణముకొరకు అబ్రహాము ఎదురుచూచుచుండెను" (హెబ్రీయులకు 11:8–10).

## సాధించగల ఉద్దేశము (3:20–4:1)

పౌలు తన శ్రోతల కొరకు కలిగియున్న కోరికను ఆయన రోములోయున్న క్రైస్తవులకు వ్రాసిన మాటలలో సంగ్రహించబడ్డాయి: "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటవలన రూపాంతరము పొందుడి" (రోమీయులకు 12:2ఎ). పౌలు కొలొస్సయులకు కూడ అదేవిధమైన ఆలోచనను వ్యక్తపరిచాడు: "పైనున్నవాటి మీదనే గాని, భూసంబంధమైనవాటి మీద మనస్సు పెట్టుకొనకుడి" (కొలొస్సయులకు 3:2). ఫిలిఫ్స్ తర్జుమా కొలొస్సయులకు 3:2ను ఈ విధంగా తర్జుమా చేసింది: "మీ హృదయమును పరసంబంధమైన వాటికే యివ్వుడి, కానీ గతించిపోయేటి భూసంబంధమైనవాటికి కాదు."

### పరలోకము

వారు మనస్సు నిలుపవలసిన ఒక పరసంబంధమైనది ఏదనగా, అది పరలోకము. చెడ్డ మాదిరిలను గూర్చి పౌలు ఫిలిప్పీయులను హెచ్చరించిన తరువాత పౌలు 3:17లో ప్రారంభించిన తన ఆలోచన రేఖను మరలా తీసుకొనుచున్నాడు.[15] ఆయన "మన పౌరస్థితి పరలోకమునందున్నది" అని వ్రాసాడు (3:20ఎ).[16] "పౌరస్థితి" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము *politeuma* లాంటిది. 1:27లో "తగినట్టుగా ప్రవర్తించుడి" అని తర్జుమా చేయబడిన క్రియాపదము యొక్క నామవాచక రూపము. యింతకు ముందు గమనించిన ప్రకారము, మోఫట్స్ తర్జుమాలో 3:20 వచనము, "మనము పరలోక నివాసులము" అని ఉంది. ఫిలిప్పీ పట్టణము రోమా కాలని అయియున్నందున, ఈ అలంకారికం వారికి ప్రత్యేకమైన అర్థాన్ని యిచ్చియుండవచ్చు. రోమా కాలని కొన్ని ప్రత్యేక హక్కులను కలిగియుంది, అదేవిధంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలసిన బాధ్యతలను కూడ కలిగియుంది. రోమా కాలని పౌరులు రోమా పట్టణానికి రాజ భక్తిని రుణపడియున్నారు, ఆ పట్టణము పట్ల వారు భక్తిని కలిగియుండవలసినవారైయున్నారు. వారి యొక్క నడవడి ఆ పట్టణము యొక్క చట్టములతో నియంత్రించబడుతుంది; మరియు వారి యొక్క నిరీక్షణ దాని యొక్క మహిమను గూర్చి ఆలోచించుటయైయున్నది. దానికంటె ఎక్కువగా వారు వలస రాజ్యస్థాపన చేయవలసినవారైయున్నారు – రోమా యొక్క ఆలోచనలను మరియు సంస్కృతిని విస్తరింపజేయుటకు.

క్రైస్తవులుగా, ఈ ప్రపంచాన్ని గూర్చి, మనము ఈ లోకంలో "నివాసముంటున్న

పరదేశులమని" గమనించవలసియుంది (ఒక దేశము యొక్క పౌరులు వేరొక దేశములో నివాసముండుట), అనగా ఈ "భూమి మీద పరదేశులమును యాత్రికులమునైయున్నాము" (హెబ్రీయులకు 11:13; చూడు 1 పేతురు 2:11). పరలోకములో మన పేర్లు పౌరులుగా "జీవగ్రంథములో" నమోదు చేయబడ్డాయి (ఫిలిప్పీయులకు 4:3; హెబ్రీయులకు 12:23 చూడు). ఈ ప్రపంచము మనకు కేవలం "తాత్కాలిక చిరునామా" మాత్రమే; పరలోకము మన "స్థిరమైన చిరునామా." రోమా కాలనిలోని పౌరులవలె, మనము కూడ కొన్ని హక్కులను కలిగియున్నాము, అదేవిధంగా బాధ్యతలను కూడ కలగియున్నాము. మనము మన పరలోక తండ్రికి ప్రభువుభక్తిని రుణపడియున్నాము. మనము ఆయన శాసనంచే పరిపాలించబడుచున్నాము. మరియు మన నిరీక్షణ ఆయన యొక్క మహిమలో కేంద్రీకృతమైయున్నది – మరియు క్రైస్తవ సత్యములను విస్తరింపచేయవలనని మన దగ్గర ఎదురు చూచుచున్నారు.

**పరలోపు వ్యక్తి**

తమ మనస్సులను పరలోకపు వ్యక్తిపై కూడా నిలపాలని పౌలు ఫిలిప్పీయులను కోరుకున్నాడు. ఆయన కొనసాగిస్తూ, "అక్కడనుండి ప్రభువైన యేసు క్రీస్తు [పరలోకంనుండి] అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము" (3:20బి). పౌలు యింతకు క్రితమే తాను అంత్య దినము కొరకు ఎదురుచూస్తున్నాడని, క్రీస్తును పూర్తిగా ఎరుగులాగున దానికొరకు ఆయన ఎదరుచూస్తున్నాడని తెలియజేసాడు (3:10, 11). ఆలీస్ మోట్‌యర్ వ్రాస్తూ,

> మనము అనేక విషయాల కొరకు ఎదురుచూస్తుండవచ్చును: పాపము మరియు శోధనలనుండి చివరిగా విడుదల, గొప్పవారైన అబ్రహాము, యెషయా, పౌలు, మొదలగువారిని కలుసుకొనుట; భూమిపై మనము ప్రేమించిన వారితో తిరిగి ఐక్యం చేయబడుట, పరలోక ప్రదేశాల మహిమ, అవును ఇవన్నికూడా, వీటన్నింటికి పైగా ఒక గొప్ప రూపము, ఏదైతే పరలోకముతో పొందికను, అర్ధమును మరియు దృష్టిని అందిస్తుందో ఆ రూపము, ఆ గొప్ప వ్యక్కి ఎవరి ద్వారానైతే తన ఈ గొప్ప సమూహము సమకూర్చబడిందో, మరియు ఎవరికైతే సమస్త మహిమ చెందునో ... *రక్షకుడు*, ప్రభువైన *యేసుక్రీస్తు*. "కాబట్టి మనము ఎప్పుడు ప్రభువుతో నుందుము" అని పౌలు వేరొక చోట వ్రాసాడు.[17]

యేసు క్రీస్తు తన శిష్యులతో తన మరణమునకు ముందు గడిపిన చివరి గడియలో, ఆయన తిరిగి రానున్నాడని వాగ్దానము చేసాడు (యోహాను 14:1–4). ఆయన పరలోకానికి ఆరోహణమైనప్పుడు, ఆయనను చూస్తున్నవారికి దూతలు, "మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొంబడిన యీ యేసే యే రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొస్తలుల కార్యములు 1:11). ప్రారంభ శతాబ్దపు క్రైస్తవులు నిరీక్షణ స్థితిలో, ప్రభువు ఎప్పుడైనా తిరిగివచ్చును అనే ఆలోచనతో జీవించిరి (1 థెస్సలొనీకయులకు 4:13–5:2; తీతు 2:13; హెబ్రీయులకు 9:28 చూడు). రెండవ రాకడ వారి జీవితాలకు అర్ధమునిచ్చింది. క్రీస్తు రాకడను గూర్చిన వారి నమ్మకము వారి యొక్క దైనందిక సమస్యలు ఎదుర్కొనులాగున సహకరించినది, మరియు శ్రమలలో సహించి జీవించులాగున వారిని స్థిరపరిచింది.

"రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము" అని వ్రాసినప్పుడు పౌలు పరిస్థితిని గూర్చి హెచ్చుగా చెప్పలేదు. "కనిపెట్టుకొనియుండు" (eagerly waited) అను పదము గ్రీకులో *apekdechomai* లాంటిది. యిది యొక మిశ్రమపదము, "పొందు" అను అర్థమిచ్చు పదముతో రెండు ఉపసర్గాలు (*apo* మరియు *ek*) కలిసి ఏర్పడిన *dechomai* పదము. "ఎనిమిది సార్లు (క్రొత్త నిబంధనలో) కనబడగా అందులో పౌలుచే ఆరుసార్లు ఉపయోగించబడింది. యిది ఆయన యొక్క ప్రత్యేకమైన పదము, క్రైస్తవులు మిక్కిలి ఆతురతతో పట్టువిడువక, క్రీస్తు రెండవ రాకడకొరకు ఎదురుచూస్తూ, ఆయన యొక్క సంతోషకరమైన ఆకాంక్షను, మరియు రెండవ రాకడకొరకు ఆయన యొక్క కోరికను చక్కగా వ్యక్తపరచు పదమిది."[18]

ఫిలిప్పీయులకు 3:20లో "రక్షకుడు" అనే పదమును చేర్చుటలో ప్రత్యేకమైన అర్థము కలదు. పౌలు తరచుగా ఈ మాటను వాడలేదు, కాని యిక్కడ ఉపయోగించాడు – ఎందుకనగా బహుశ – క్రీస్తు వచ్చినప్పుడు ఆయన ప్రజలను గూర్చి ఆయన యొక్క పాత్రను చక్కగా వర్ణించుటకు యిక్కడ వాడబడింది. భక్తిహీనులకు ఆయన ఒక న్యాయమూర్తిగా ప్రత్యక్షమగును; కాని తనవారికి ఆయన రక్షకుడిగా – పాపపూరితమైన ప్రపంచమునుండి, విడుదల చేయుటకు, వారిని నిర్దోషులని నిరూపించి, నిత్యత్వముగుండా ఆయన వారిని తనతో కూడ తీసుకొనివెళ్ళుటకు వచ్చును.

ప్రారంభ శతాబ్దపు క్రైస్తవునివలే, మనము కూడా క్రీస్తు పై దృష్టిని నిలిపి ఆయన రాక కొరకు "కనిపెట్టుకొనియుండవలసినవారమై యున్నాము." వారివలె, ఆయన ఎప్పుడైనా రావచ్చునని గ్రహించాల్సిన అవసరం ఉంది. వారివలే మనము కూడా "ఆమెన్; ప్రభువైన యేసు రమ్ము" (ప్రకటన 22:20) అని ప్రార్థించవలసినవారమైయున్నాము!

**పరలోకపు ఉద్దేశము**

ప్రభువు తిరిగివచ్చినప్పుడు, విస్మయమైన సంగతులు జరగును. క్రీస్తు న్యాయ పీఠము యెదుట మనమందరము చేరుకొందుము (మత్తయి 25:31, 32). కుడిచేతివైపున ఉన్నవారు పరలోకానికి వెళ్ళుదురు; ఎడమ వైపున ఉన్నవారు నిత్య నరకానికి పోవుదురు (మత్తయి 25:34, 41, 46). ఏదిఏమైనప్పటికి, పౌలుకు – వయోవృద్ధుడైన పౌలుకు, దినదినము దుర్బలుడవుతున్నవానికి – శరీరమునుండి విడిపింపబడుట ఆయనకు ఒక ఆసక్తికరమైన సంఘటనయైయుండవచ్చు. "ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము, సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" (ఫిలిప్పీయులకు 3:20బి, 21) అని ఆయన చెప్పాడు.

"దీన శరీరము"[19] మనము యిప్పుడు స్వతంత్రించుకొనిన భౌతిక శరీరాలను సూచించుచున్నది. అనగా, క్షీణించు, రోగపూరితమైన, కురూపియై మరణించు, మరియు నశించు స్థితికి లోనైన శరీరము. ఎవన్ మెలొన్ ఈ శరీరాలను స్పష్టంగా వర్ణించాడు: "హద్దులచే బంధించబడినది, దౌర్బల్యముచే నిర్బంధించబడినది, బోధలచే వెంబండించబడినది, మరణమనే శిక్షి విధించబడినది."[20] "ఆయన మహిమ శరీరము" పరలోకములో యేసు యొక్క ఆత్మీయ శరీరాన్ని సూచించుచున్నది. యేసు యొక్క "మహిమగల శరీరము" (KJV) అనునది మృతులను లేపిన తరువాత విశ్వాసులైనవారు పొందు ఆత్మీయ శరీరాలకు

నమునా.

"మార్పునొందు" మరియు "సమరూపము" అను పదాలు మార్పు యొక్క సంపూర్ణత్వాన్ని నొక్కి చెప్పుచున్నాయి. "మార్పునొందు" అనే తర్జుమా చేయబడిన పదము (*metaschematisei*), ఉపసర్గము *meta* ("నుండి")తో *schema* అనే పదము యొక్క రూపము ముందుభాగమున కలిగియుంది. "సమరూపముగా" భాషాంతరము చేయబడిన పదము (*summorphon*) *sun* ("కూడ") అనే ఉపసర్గముతో *morphe* అనే పదము యొక్క రూపము ముందు భాగమున కలిగియుంది. *Schema* అనేది మార్పు చెందగల మనుష్యుని యొక్క బాహ్య రూపమును సూచించుచుండగా, *morphe* అనేది మార్పుచెందిన అతి ప్రాముఖ్యమైన స్వభావమును సూచించుచున్నది. ప్రభువు వచ్చినప్పుడు మన బాహ్య రూపము మరియు మార్పు చెందని అతిప్రాముఖ్యమైన స్వభావము రెండును మార్పు చెందును. "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయనయున్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1 యోహాను 3:2)!

నేను దీనిని అర్థము చేసుకున్నానా? లేక యిది ఎలా జరుగును? లేదు, కానీ విశ్వాసముచేత నేను దీనిని అంగీకరిస్తాను. ఎర్డ్‌మన్ వ్రాస్తూ, "మన కుతూహలతను సంతృప్తిపరచుటకు ఈ మాటలు చాలినంతవి కావు. కాని అవి మన నిరీక్షణను రేపుటకును మరియు మన ఓదార్పును ప్రేరేపించుటకును చాలినంతవి" అని చెప్పాడు.[21] 1 కొరింథీ 15లో పౌలు మాటలే ఫిలిప్పీ 3:20 మొదటి భాగమునకు మేలైన వ్యాఖ్యానమైయుండవచ్చు:

> అయితే మృతులేలాగు లేతురు? వారెట్టి శరీరముతో వత్తురని యొకడు అడుగును. ఓ అవివేకీ, నీవు విత్తునది చచ్చితేనే గాని బ్రదికింపబడదు గదా. నీవు విత్తుదానిని చూడగా అది గోదుమ గింజయైనను సరే, మరి ఏ గింజయైనను సరే, వట్టి గింజనే విత్తుచున్నావు గాని పుట్టబోవు శరీరమును విత్తుటలేదు. అయితే దేవుడే తన చిత్త ప్రకారము నీవు విత్తినదానికి శరీరము ఇచ్చును. మరియు ప్రతి విత్తనమునకును దాని దాని శరీరమును యిచ్చుచున్నాడు, మాంసమంతయు ఒక విధమైనదిగాదు, మనుష్యుల మాంసము వేరు, మృగమాంసము వేరు, పక్షి మాంసము వేరు, చేప మాంసము వేరు, మరియు ఆకాశ వస్తురూపములు కలవు, భూవస్తు రూపములు కలవు; ఆకాశవస్తు రూపముల మహిమ వేరు, భూవస్తు రూపముల మహిమ వేరు. సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమ వేరు, నక్షత్రము మహిమవేరు, మహిమనుబట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకును భేదము కలదు గదా? మృతుల పునరుత్థానమును అలాగే. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును. బలహీనమైనదిగా విత్తబడి బలమైనదిగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధ శరీరమున్నది, గనుక ఆత్మ సంబంధ శరీరము కూడ ఉన్నది. ఇందు విషయమై – ఆదాము మొదటి మనుష్యుడు జీవించే ప్రాణియాయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ ఆయెను. ఆత్మ సంబంధమైనది మొదట కలిగినది కాదు. ప్రకృతి సంబంధమైనదే మొదట కలిగినది; తరువాత ఆత్మసంబంధమైనది. మొదట మనుష్యుడు భూసంబంధియై మంటినుండి పుట్టినవాడు. రెండవ మనుష్యుడు పరలోకమునుండి పుట్టినవాడు. మంటినుండి పుట్టినవాడెట్టివాడో మంటినుండి పుట్టినవారును అట్టివారే. పరలోక సంబంధి యెట్టివాడో, పరలోక సంబంధులును అట్టివారే. మరియు మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోకసంబంధి పోలికయు ధరింతుము.
>
> సహోదరులారా; నేను చెప్పినది ఏమనగా రక్త మాంసములు దేవుని రాజ్యమును

> స్వతంత్రించుకొననేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు, యిదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను. మనమందరము నిద్రించముగాని నిమిషములో ఒక రెప్ప పాటున, కడబూరమ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూరమ్రోగును, అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది. మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరంచుకొనవలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమరత్త్యతను ధరించుకొనినప్పుడు, – విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ? ... అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక (1 కొరింథీయులకు 15:35–57).

మనముందున్న విషయానికి గల అన్వయింపు చాలా స్పష్టమైయున్నది: శరీరము – మార్పు చెందవలసనదైయుండగా ఎందుకు మీ శ్రద్ధ శరీరముపైగలదు? మీ హృదయము పరలోకపు ఉద్దేశములపై నిలుపవలసినదైయుంది: "మీ అల్ప శరీరాల" రూపాంతరము (ఫిలిప్పీయులకు 3:20; RSV).

**పరలోకపు శక్తి**

వర్ణించలేని నాటకీయ మార్పును తెచ్చుటకు క్రీస్తు సమర్థుడా? క్రీస్తు చేయగలడని పౌలు తన పత్రిక చదువువారికి హామి యిచ్చెను – "సమస్తమును తనకు లోపరచుకోజాలిన శక్తినిబట్టి" ఆయన దానిని చేయగలడు (3:21బి). యిది శక్తితో నిండిన ప్రతిపాదన. "శక్తి" (exertion) అనేది *energeian* అనే గ్రీకు పద రూపములోని "శక్తి" అనే పదమును పొందిన పదమునుండి తర్జుమా చేయబడింది. *Energeia* కేవలం "శక్తి" మాత్రమే కాదుకానీ, "పనిలో శక్తి," "నిర్వహించుటలోగల శక్తి," "పనిచేయుటలోగల శక్తి"[22] (KJV చూడు). 3:21లో "శక్తిగా" తర్జుమా చేయబడనది *dunasthai* అనే గ్రీకు పదము రూపమునుండియే మనము "dynamite," ఒక బలమైన "పేలుడు పదార్థము" అను పదాన్ని పొందియున్నాము.

యేసు ఎంత "శక్తిని" కలిగియున్నాడు? ఆయన "సర్వాధికారమును కలిగియున్నాడు" (మత్తయి 28:18). "సమస్తమును" "ఆయన పాదము క్రింద" ఉంచెను (ఎఫెసీయులకు 1:22; 1 కొరింథీయులకు 15:27ఎ చూడు). ఆయన "తన మహాత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచున్నాడు" (హెబ్రీయులకు 1:3). ఆయన "శక్తి ... విశ్వవ్యాప్తమైనది, మరియు ఖచ్చితమైనది."[23] యేసు సమస్తమును తనకు లోపరచుకొన జాలిన "సమర్థత" కలిగియున్నాడు అనేది దేవుని యొక్క హామి (ఫిలిప్పీయులకు 3:21). అనగా ఆయన మనలను మృతులలోనుండి లేపి మన క్షయమైన భౌతిక దేహాలను, అక్షయమైన ఆత్మీయ దేహాలుగా లేపగల సమర్థుడు! మన మనస్సులు దృష్టించవలసిన మరియొక విషయము కలదు: ఆయన పరలోకపు శక్తి.

**ఒక పరలోకపు ఆజ్ఞ**

పౌలు యొక్క పరలోకమును గూర్చి ఒత్తిపలుకు మాటలు 4వ అధ్యాయముగుండ కూడ కొనసాగుచున్నాయి: "కావున నేనపేక్షించు నా ప్రియ సహోదరులారా, నా ఆనందమును,

నా కిరీటమునైయున్న నా ప్రియులారా, యిట్లు ప్రభువునందు స్థిరులైయుండుడి." ఈ వాక్యము 3వ అధ్యాయము యొక్క చివరి వచనమును 4వ అధ్యాయముతో జతపరుస్తూ "కావున" అనే పదముతో ప్రారంభమగుచున్నది. 4:1వ వచనమును మనము తదుపరి పాఠములో చూద్దాము. కానీ కొన్ని ప్రధానమైన మాటలను ఎత్తి చూపుచూ నేను ఈ పాఠాన్ని ముగించాలనుకుంటున్నాను.

"యిట్లు" ("ఈ మార్గము") అనేది పౌలుచే ప్రత్యేకించి చూపబడిన ఆత్మీయ మార్గమును సూచించుచున్నది. ఒకని యొక్క ఆలోచనలలో క్రీస్తును మొదటయుంచు మార్గము; ఒకడు తన వెనుకనున్నవాటిని విడిచి ముందున్న గురియొద్దకు పరుగెత్తు మార్గము; ఒకడు పరసంబంధమైన వాటియందే తప్ప భూసంబంధమైన వాటియందు మనస్సును నిలుపని మార్గము.

"యిట్లు" ("ఈ మార్గమును") గూర్చి, పౌలు తన పత్రిక చదువువారు "స్థిరులైయుండాలని" కోరుకొన్నాడు. "స్థిరముగా నిలుచు" అనేది *steko* అనే రూపమునుండి తర్జుమా చేయబడింది. దీని యొక్క అర్థము, సంకోచించకుండ మరియు వెనుకకు మళ్ళకుండా ఒక సైనికుడి వలె కదలకుండా - కదిలించలేకుండా, కదిలించలేని - యుద్ధము మధ్యలో నిలబడుట (ఎఫెసీయులకు 6:10-17 చూడు). క్రైస్తవులు అనేకమైన ఒత్తిడిలను ఎదుర్కొంటారు: ప్రపంచముచే యిద్వబడుట, మరియు శరీరము యొక్క కోరికలు (రోమీయులకు 12:2; 1 యోహాను 2:16), క్రొత్తదియు మరియు వింతైన అబద్ధ బోధకులచే ఆకర్షణ (అపొస్తలుల కార్యములు 20:30; 2 తిమోతి 4:3), మరియు శ్రమలు మరియు హింసల యొక్క భయం (2 తిమోతి 3:12). వీటన్నింటికి వ్యతిరేకముగా "స్థిరముగా నిలువుడని!" పౌలు హెచ్చరించాడు. వేరొక మాటలలో "క్లిష్టమైన సంఘటనలు ఏమైనప్పటికి మీ నేలపై నిలబడుడి!" మనము "స్థిరముగా; కదలక యుండవలసినవారమైయున్నాము" (1 కొరింథీయులకు 15:58)!

ఈలాగు చేయునట్లు మనలను ప్రేరేపించునది ఏది? "స్థిరముగా నిలువుడి" అనే పదము "ప్రభువునందు" అనే వాక్యభాగమును అనుసరించుచున్నాయి; అనగా "ఆయన యొక్క అధికారానికి లోనై దానిలో స్థిరముగా నిలబడుట."[24] దురదుష్టవశాత్తు కొందరు ప్రభువు యొక్క మార్గములో నిలబడుటకు బదులు తప్పిదములలోను మరియు మూర్ఖపు తిరుగుబాటు స్థితిలో నిలబడుదురు. ఏది ఏమైనప్పటికి ఈ వాక్యభాగములో "ప్రభువునందు" అనేది బహుశ మనము "*ప్రభువు యొక్క బలములో* స్థిరముగా నిలబడవలసియుండాలని" అర్థము కలిగియుండవచ్చు. పౌలు మన ఆత్మీయ పోరాటమును గూర్చి ఎఫెసీయులకు వ్రాస్తూ ఆయన "ప్రభువు యొక్క బలములో స్థిరముగా నిలబడవలసియుండాలని" అర్థము కలిగియుండవచ్చు. పౌలు మన ఆత్మీయ పోరాటమును గూర్చి ఎఫెసీయులకు వ్రాస్తూ ఆయన "ప్రభువుయొక్క *మహాశక్తినిబట్టి ఆయనయందు* బలవంతులైయుండుడి" (ఎఫెసీయులకు 6:10; నొక్కి చెప్పింది నాది). "మనము ప్రభువునందు నిలబడకుండినట్టయితే; లేదా మనము ఎన్నటికి నిలబడలేము" అని చెప్పబడింది. ప్రభువు యొక్క శక్తితో నిలకడగల ఒక మార్గమేదనగా మన మనస్సులను పైనున్నవాటియందు నిలుపుట.

## ముగింపు

మరలా ఒక క్షణం మీ చుట్టూ ఉన్న వస్తువులను చూడండి. అప్పుడు మీకు మీరు,

"అవన్నియు నశించిపోవునని" చెప్పుకొనండి (కొలొస్సయులకు 2:22 చూడు). పౌలు మాటలు మరలా ఒకసారి జ్ఞాపకం చేయండి: "దృశ్యమైనవి, అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీయులకు 4:18బి). అందుకే యేసు "భూమి మీద మీకొరకు ధనము కూర్చుకొనవద్దు; ... పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి" (మత్తయి 6:19, 20ఎ) అని చెప్పాడు. కొంత కాలము క్రితము నేను కంఠస్తము చేసిన పేరులేని పద్యము యొక్క పల్లవిలో ఈ ఆలోచన చాలా చక్కగా వ్యక్తపరచబడింది:

కేవలం ఒక జీవితం,
త్వరగా గతించును;
కేవలం దేవునికి చేసినది మాత్రమే
నిత్యముండును.

అయితే, ఎక్కడ మన మనస్సులను నిలుపవలెను? త్వరగా గతించిపోవు భూసంబంధమైన వాటిపైనా లేదా నిత్యము నిలుచు పరలోక సంబంధమైనవాటియందా? ఎంపిక అనేది చాలా సులువైనది. (నేను నివసించే చోట ఈ ఎంపికను ... (తెలివితేటలు లేని); దానికి ఎటువంటి ఆలోచన అవసరం లేదు). మనము భూనివాసులమే, కానీ పరలోకానికి బద్ధులమైయున్నామని నిశ్చయించుకొందుము!

---

సూచనలు

[1]James M. Tolle, *Notes on Philippians* (San Fernando, Calif, Tolle Publications, 1972), 59. (Emphasis mine.) [2]మిశ్రమ పదములో *sun* అనేది వేరు పదాలుగా పలుకవచ్చు, యిక్కడ యిది *sum.* [3]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III (Minneapolis: Bethany House Publishers, 1984), 715. KJVలో "mark" అని ఉంది. కొందరు ఈ పదమును పేపరు పై వ్రాయు వ్రాత అని అపార్థము చేసుకొనిరి. ఈ క్రింది వాక్యములో ఉన్నలాగున ఉపయోగించారు: "నా మాటను గుర్తుంచుకో" అంటే, "నా మాటల యెడల శ్రద్ధ చూపి వాటిని జ్ఞాపకం ఉంచుకో." [4]Gerald F. Hawthorne, *Word Biblical Commentary,* vol. 43, *Philippians,* ed. David A. Hubbard and Glenn W. Barker (Waco, Tex.: Word Books, 1983), 159. [5]ఈ వాక్యమును, వెనకటి వాక్యమును నీవు నివసించు ప్రజలకు తగినట్టుగా ఉపయోగించు. [6]ఈ అబద్ధ బోధకులు వివిధ రచయితల చేత వేరువేరుగా గుర్తించబడ్డారు. బహుశ వీరు కృప అనే సిద్ధాంతాన్ని బట్టి క్రైస్తవులు పాపముచేసే అధికారము కలిగియున్నారని బోధించుచుండవచ్చును (రోమీయులకు 6:1), లేదా వీరు శ్రేష్ఠమైన జ్ఞానాన్ని ప్రకటించే (pre-Gnostic) జ్ఞానతత్వ విందుల సమూహము అయియుండవచ్చు (1 తిమోతి 6:20 చూడు). ఆజ్ఞలను పాటించకుండా మినహాయింపు కలిగినవారు (1 యోహాను 2:3, 4 చూడు). "వీరు" అనగా స్వేచ్ఛను పాపము చేయుటకు క్రైస్తవులకు లైసెన్స్‌గా చేసియున్న వీరిని "స్వేచ్ఛాపరులు" అని కూడ పిలువబడ్డారు (గతీయులకు 5:13 చూడు). ఖచ్చితమైన గుర్తింపు అనవసరమైనది. 2 పేతురు ఈలాంటి బోధకులను గూర్చి సాధారణ వివరణను యిస్తుంది. [7]యూదులైన బోధకులు, మరియు విగ్రహారాధికులైన బోధకులు యిద్దరును అనేకమంది వ్యాఖ్యానకర్తలచే ప్రస్తావించబడ్డారు. ఏది ఏమైనప్పటికి పౌలు – యూదా క్రైస్తవులైన అబద్ధ బోధకులను తన మనస్సులో కలిగియున్నాడని అనేకులు అంగీకరించిరి. పౌలు కలవరపడ్డాడు ("ఏడ్చాడు") అనే వాస్తవము వీరు క్రైస్తవులైయుండి వారి సహోదరులు తప్పిపోవులాగున నడిపించుచున్నారని సూచించుచున్నది. [8]Vine, 1218. [9]దుష్టులు "నశింతురు," వారు నిర్మలమగుదురని కొంతమంది బోధిస్తున్నారు. కానీ *apoleia* అనే పదము "క్షేమమును కోల్పోవుట," "లేకుండుటను" సూచించుచున్నది (Vine, 295). [10]కొందమంది వ్యాఖ్యానకర్తల "పొట్ట," లేదా "కడుపు" అనేది శరీరం క్రింద భాగాలను అనగా లైంగిక భాగాలను మృదువైన మాటలతో చెప్పుటయను అనుకొనిరి. దేవుడు అంగీకరించిన లైంగిక సంబంధం లేఖనానుసారమైన వివాహములో కలదు (హెబ్రీయులకు 13:4 చూడు); మిగిలిన శృంగారాలన్ని బైబిల్‌చే ఖండించబడ్డాయి. రోమీయులకు 13:9; 1 కొరింథీయులకు 6:18 చూడు (NASB "వ్యభిచారము" కొరకైన గ్రీకు పదాన్ని immorality అని ఇంగ్లీష్‌లో తర్జుమా చేసింది).

[11]మీరు నివసించే ప్రాంతానికి తగినట్లు దీనిని వాడుకొనండి. ఉదాహరణలు అంతము లేనివి: మూర్ఖత్వమును గూర్చి దంబములు చెప్పుకునేవారు, మోసము చేసే వారు గెలచినదానిని గూర్చి దంబములు చెప్పుకునేవారు, మొదలగువారు. [12]Quoted in John A. Knight, *Beacon Bible Expositions*, vol. 9, *Philippians, Colossians, Philemon* (Kansas City, Mo.: Beacon Hill Press, 1985), 108. [13]Charles R. Erdman, *The Epistle of Paul to the Philippians* (Grand Rapids, Mich.: Baker Book House, 1983), 128. [14]ఈ ఆలోచన Charles R. Swindoll, *Laugh Again* (Dallas: Word Publishing, 1992) నుండి దత్తత తీసుకొనబడింది, 166. [15]18 మరియు 19 వచనాలు, పౌలు యొక్క ఆలోచనా రేఖలోని అప్రధానమైన ఆజ్ఞగా ఆలోచించబడింది (ఉపవాక్యములకొరకు KJV చూడు). [16]ప్రారంభ శతాబ్దములో ఫిలిప్పీయులకు 3:20, 21 వచనాలు కీర్తనలవలే ఉపయోగించబడినాయని వ్యాఖ్యానకర్తలు సూచించారు, కానీ అలా జరిగిందో కాదో మనకు స్పష్టంగా తెలియదు. [17]Alec Motyer, *The Message of Philippians: Jesus Our Joy*, The Bible Speaks Today series, ed. John R. W. Stott (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1984), 196. His Scripture quotation is from 1 Thessalonians 4:17. [18]Hawthorne, 171. [19]వాస్తవ వాక్యభాగము యొక్క అర్థము "మన దీనత్వపు శరీరము" ("the body of our humiliation"). Humiliation (దీనత్వము) అనేది 2:3లో humility మరియు 2:8లో humbled యున్నట్టే అదే గ్రీకు మూల పదమునుండి వచ్చింది. KJV "vile" అనే Latin పదమునుండి వచ్చిన పదాన్ని కలిగియుంది అనగా "cheap, worthless." ("అయోగ్యమైన, విలువ తక్కువ.") [20]Avon Malone, *Press to the Prize* (Nashville: 20th Century Christian, 1991), 98.

[21]Erdman, 130. [22]Hawthorne, 173. [23]Richard B. Gaffin, notes on Philippians, *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1808. [24]Vine, 1084.